ఇబ్రహీంపట్నంలో కల్తీ పాల దందా గుట్టురట్టు

100 లీటర్ల కల్తీ పాలు స్వాధీనం

మన తెలంగాణ/ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పో లీస్‌స్టేషన్ పరిధిలో కల్తీ పాలు తయారు చేస్తు న్నట్లు గు ర్తించిన ఒకరిని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధి మహేశ్వరం జోన్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద 100 లీటర్ల కల్తీ పాలు, ఒక లీటరు హైడ్రోజన్ పెరాక్సైడ్, 35 కిలోల ధోల్‌పూర్ పాలపొడి స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం మండలం పోచారంలో శ్రీశైలం కొన్ని సంవ త్సరాలుగా పాల వ్యాపా రం చేస్తూ నగరంలో విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పాలలో హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడి కలిపి కల్తీ చేసి హైదరాబాద్‌లోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందడంతో తెల్లవారుజామున దాడి చేసినట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న సామగ్రి : 100 లీటర్ల కల్తీ పాలు, ఒక లీటరు హై డ్రోజన్ పెరాక్సైడ్, 35 ధోల్‌పూర్ పాలపొడి ప్యాకెట్లు (ఒక్కొక్కటి కిలో చొప్పున) వ్యక్తిని, సామగ్రిని ఇబ్రహీంప ట్నం పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. తదుపరి చట్టపరమై న చర్యలు చేపడుతున్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆహార కల్తీ కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉం డాలని, అనుమానాస్పద కల్తీ పాల తయారీ, విక్రయాలపై సమాచారం ఉంటే సంబంధిత అధికారు లకు తెలియజేయాలని ఫ్యూచర్ సిటీ పోలీసులు సూచించారు.

లారీ ఢీకొని యువకుడు మృతి: తల్లికి తీవ్ర గాయాలు



మన తెలంగాణ/మేడ్చల్ ప్రతినిధి : ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, అతని తల్లి తీవ్రంగా గాయపడింది. కీసర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రాకు చెందిన ధీరావత్ సూర్య ప్రకాష్ (18) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం తల్లి సక్కుబాయితో కలిసి ద్విచక్ర వాహనంపై ఈసీఐఎల్ నుంచి చీకటిమామిడి గ్రామానికి బయలుదేరారు. మార్గ మధ్యలో కీసర ఓఆర్ఆర్ టోల్ ప్లాజా సమీపంలో వెనుక నుంచి అతివేగంగా దూసుకొచ్చిన టిప్పర్ లారీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ రోడ్డుపై పడిపోగా, సూర్య ప్రకాష్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లి సక్కుబాయికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఈసీఐఎల్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. యువకుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారులో మంటలు.. వ్యక్తి సజీవదహనం



మన తెలంగాణ/మాడ్గుల : కారులో మంటలు చెలరేగి ఓ వ్యక్తి మృతిచెందిన విషాద ఘటన మాడ్గుల మండలం లోని ఫకీరాతాండ గ్రామపంచాయతీ పరిధిలోని వాల్య తాండ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. మృత దేహం పూర్తిగా కాలిపోయిన స్థితిలో లభించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫకీరాతాండకు చెందిన జర్పుల సంతోష్ (35) హైదరాబాద్‌లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి స్వగ్రామానికి వచ్చిన సంతోష్.. శుక్రవారం ఉదయం తమ వ్యవసాయ పొలం వద్ద కారులో మృతిచెందినట్లు గుర్తించారు. అప్పారెడ్డిపల్లి–ఫకీరాతాండ బీటీ రోడ్డు పక్కన, వాల్యతాండ సమీపంలో కారు ఆపిన కొద్దిసేపటికే అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు కొంతమంది స్థానికులు తెలిపారు. క్షణాల్లో మంటలు కారు లోపల పూర్తిగా వ్యాపించడంతో సంతోష్ బయటకు రాలేక మృతిచెందినట్లు వారు చెప్పారు. అయితే, సంతోష్ గురువారం రాత్రి వ్యవసాయ పొలం వద్ద కారులోనే ఆత్మహత్య చేసుకున్నట్లు మరికొందరు చెబుతున్నారు. ప్రమాదమా, ఆత్మహత్యా అనే విషయం స్పష్టంకావాల్సి ఉంది. ఘటనపై పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సంతోష్‌కు భార్య జ్యోతి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఆకస్మికంగా మృతిచెందడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఫకీరాతాండ, వాల్యతాండ గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని వినతి

హరీష్‌రావును కలిసిన లక్ష్మీ నర్సింహ రెడ్డి



మన తెలంగాణ/కడ్తాల్ : హైదరాబాద్–రంగారెడ్డి–మహబూ బ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు గూడూరు లక్ష్మీ న ర్సింహ రెడ్డి, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసేం దుకు తనకు అవకాశం కల్పించాలని హరీష్‌రావును కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తన రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజా జీవితంలో నిర్వహించిన వివిధ బాధ్యతలను ఆయనకు వివరించారు. గతంలో సర్పంచిగా, తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షు డిగా పనిచేసిన అనుభవంతో పాటు, ప్రస్తుతం బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టుగా పార్టీ వాణిని ప్రజ ల్లోకి తీసుకెళ్తున్న విషయాన్ని తెలిపారు. పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగ యువత సమస్యలు, విద్యావ్య వస్థలో నెలకొన్న సవాళ్లు, ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యో గుల సమస్యలపై ఎమ్మెల్సీగా తన గొంతుకను వినిపించేందుకు సిద్ధంగా ఉన్నానని లక్ష్మీ నర్సింహ రెడ్డి తెలి పారు. పట్టభద్రుల హక్కుల పరిరక్షణ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యారంగ అభివృద్ధి తన ప్రధాన ప్రాధాన్యతలుగా ఉంటాయని పేర్కొంటూ, పార్టీ నాయకత్వం తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశా రు. ఈ సందర్భంగా హరీష్‌రావు సానుకూలంగా స్పందించి, పార్టీలో చర్చించిన తర్వాత నిర్ణయం తీసు కుంటామని తెలిపినట్లు లక్ష్మీ నర్సింహ రెడ్డి పేర్కొన్నారు. హరీష్‌రావును కలిసిన వారిలో బీఆర్ఎస్ యూత్ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కేశని మహేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కంబాల పరమేష్ ఉన్నారు.

రంగారెడ్డి అస్తిత్వం మార్చొద్దు


సీఎంకు శివన్న గౌడ్ డిమాండ్



మన తెలంగాణ/ఇబ్రహీంపట్నం : రంగారెడ్డి జిల్లా అస్తిత్వాన్ని మార్చే ఆలో చనలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శివన్న గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మన తెలంగాణతో మాట్లాడుతూ, జిల్లా పేరు లేదా స్వరూపాన్ని మార్చాలనే ప్రతిపాదనలు ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నా యని అన్నారు. రంగారెడ్డి జిల్లా కేవలం పరిపాలనా సరిహద్దుల్లోని ప్రాంతం మాత్రమే కాదని, దశాబ్దాల చరిత్ర, సంస్కృతి, సంప్రదా యాలు, ప్రజల జీవన విధానంతో ముడిపడిన ప్రత్యేక గుర్తింపు అని శివన్న గౌడ్ పేర్కొన్నారు. ఒక జిల్లాకు పేరు ఆ ప్రాంత ప్రజల చరిత్రకు ప్రతి బింబమని, దానిని మార్చాలనే ఆలోచన చేయడం ప్రజల భావోద్వేగాలను విస్మ రించడమేనని అన్నారు. జిల్లా పేరు లేదా భౌగోళిక స్వరూపంలో మార్పులు చేయాలనుకుంటే ముందుగా ఆ ప్రాంత ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని శివన్న గౌడ్ స్పష్టం చేశారు. ప్రజలతో చర్చించకుండా, వారి మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి ప్రతిపాద నలు ముందుకు తీసుకురావడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారవచ్చని, కానీ ఒక ప్రాంత చరిత్ర, ప్రజలతో ముడిపడిన అస్తిత్వం రాజకీయ నిర్ణయాలకు బలికాకూడ దని అన్నారు. అభివృద్ధి పేరుతో జిల్లా గుర్తింపును బలహీనపరిచే ప్రయత్నాలు చేయకుండా, ప్రజల ఆకాం క్షలకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశంపై పునరాలోచన చేసి, రంగారెడ్డి జిల్లా పేరు, ప్రత్యేక అస్తిత్వాన్ని యథాతథంగా కొనసాగిస్తామని స్పష్టమైన ప్రకటన చేయాలని శివన్న గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా ప్రజల్లో నెలకొన్న ఆందోళనలకు ప్రభుత్వం తెర దించాలని, ప్రజల మనోభావాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

రైతుల సంక్షేమమే పీఏసీఎస్ పాలకవర్గాల లక్ష్యం

ఎంపీ డాక్టర్ మల్లు రవి



మన తెలంగాణ/అమనగల్లు : సహకార సంఘా ల నూతన పాలకవర్గాలు రైతుల సంక్షేమం, వ్యవ సాయ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఫోరం కన్వీనర్, నాగ ర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పిలుపునిచ్చా రు. రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అమ లు చేస్తున్న కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీ ఎస్) నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గూడూరు శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహతో కలిసి ఎంపీ మల్లు రవిని శుక్రవారం హైదరాబా ద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మల్లు రవిని పూలమాలలు, శాలువాలతో సత్క రించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ వ్యవ సాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని మల్లు రవి అన్నారు. సీఎం సహకారంతో కల్వకుర్తి నియో జకవర్గంలో అభివృద్ధి పనులకు మరింత ఊతం లభిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో దశలవారీగా అవకాశాలు కల్పిస్తామని తెలి పారు. నూతన చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఆమనగల్లు పీఏసీఎస్ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

కరవు రైతులకు రుణ ఉపశమనం

18 మండలాల్లో పునర్వ్యవస్థీకరణకు సూచనలు



మన తెలంగాణ/రంగారెడ్డి జిల్లా : కరువు ప్రభావిత రైతులకు ఆర్థికం గా అండగా నిలవాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి బ్యా ంకర్లకు సూచించారు. అర్హులైన రైతుల పంట రుణాలను నిబంధ నల ప్రకారం దీర్ఘకాలిక రుణాలుగా పునర్వ్యవస్థీకరించి, సకాలంలో ఉపశమనం కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మార్గదర్శకత్వంలో, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుశీల్ కుమార్ కె.పి. అధ్య ర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.03 ప్రకారం ఆర్బీఐ మార్గదర్శకాలు, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల క మిటీ తీర్మానాలను బ్యాంకులు అమలు చేయాలని సూచించారు. జి ల్లాలో 18 మండలాలను కరువు ప్రభావిత మండలా లుగా గుర్తించగా, వాటిలో ఐదు తీవ్ర కరువు ప్రభావిత మండలాలు, 13 మధ్యస్థ కరువు ప్రభావిత మండలాలు ఉన్నాయని తెలిపారు. మధ్యస్థ కరువు ప్రభావిత మండలాల్లో అర్హులైన రైతులకు 12 నెలల మారటోరియంతోపాటు త దుపరి 24 నెలల వరకు, తీవ్ర కరువు ప్రభావిత మండలాల్లో 12 నెలల మారటోరియంతోపాటు తదుపరి 48 నెలల వరకు రుణాల చెల్లింపు గడువు కల్పించే విధానాన్ని వివరిం చారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ, బ్యాంకర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించి అర్హులైన రైతులను గుర్తించాలని, రుణ పునర్వ్యవస్థీకరణ ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని, అవసరమైన కొత్త రుణాలను సకాలం లో అందించాలని కోరారు. ఆర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ రుణాల పునర్వ్యవస్థీక రణ విధానం, అర్హతలు, అమలు ప్రక్రియపై వివరించారు. నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ హర్ష రైతులకు అందించాల్సిన రుణ ఉపశ మన చర్యలను వివరించారు. పంటల బీమా పరిహారం అందే వరకు వేచి చూడకుండా, అర్హత మేరకు అదనపు ఆర్థిక సహాయం, తాజా రుణాలు అందించాలని సమావేశంలో సూచించారు. రైతులపై రుణ వసూళ్ల విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, కరువు పరిస్థితుల్లో వారికి అండగా నిలవాలని బ్యాంకర్లకు సూచిం చారు. ఈ సమావేశంలో ఎల్ డి ఎం సుశీల్ కుమార్, అన్ని బ్యాంకుల ప్రతినిధులు, పిడి డిఆర్‌డిఏ శ్రీలత, పిడి మెప్మా వెంకట నారాయణ, వ్యవసాయ శాఖ అధికారి సుజాత, అధికారులు పాల్గొన్నారు.

డిజిటల్ గవర్నెన్స్‌పై అధికారులకు శిక్షణ

పాల్గొన్న 350 మంది అధికారులు



మన తెలంగాణ/మేడ్చల్ ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా అమలు చేస్తున్న డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా జిల్లా స్థాయి అధికారులు, డిడిఓలకు మూడు కీలక డిజిటల్ మాడ్యూల్స్‌పై సమగ్ర శిక్షణ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఖజానా అధికారి (డిటీఓ) వెంకటేశ్వర్లు, జిల్లా పీఏఓ శర్మ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన సుమారు 350 మంది అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులకు ఇచ్చిన శిక్షణకు కొనసాగింపుగా జిల్లా స్థాయిలో క్యాస్కేడింగ్ శిక్షణ ఏర్పాటు చేశారు. ఉద్యోగి నియా మకం, పదోన్నతులు, సెలవులు, బదిలీల నుంచి పదవీ విరమణ వరకు అన్ని సర్వీస్ అంశాలను ఆన్‌లైన్‌లో నిర్వహించడంపై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ ఖర్చులు, బిల్లుల మంజూరు ప్రక్రియకు ఇకపై డిజి టల్ విధానంలోనే అనుమతి ఇవ్వనున్నారు. ప్రభుత్వ పనుల అంచ నాలు, సాంకేతిక మంజూరులు, కాంట్రాక్టులు, పనుల పర్యవేక్షణను ఆద్యంతం ఆన్‌లైన్‌లో నమోదు చేయడంపై కూడా శిక్షణ ఇచ్చారు. సరికొత్త విధానాల ద్వారా పరిపాలనలో పూర్తి పారదర్శకత పెరుగు తుందని, ఫైళ్ల జాప్యం తగ్గి ఉద్యోగులతోపాటు ప్రజలకు వేగవంత మైన సేవలు అందుతాయని డిటీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలోని అన్ని కార్యాలయాల అధికారులు ఈ డిజిటల్ విధానాన్ని తప్పనిస రిగా అమలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏటీఓ హైద రాలీ, ఎస్టీఓలు సాయికృష్ణ, అలివేలుమంగ, వినాయకరావుతో పాటు జిల్లా ఖజానా, సబ్ ట్రెజరీ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



మన తెలంగాణ/మొయినాబాద్ : నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండలంలోని మేడి పల్లి గ్రామంతోపాటు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద మంగళారంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్ల ను ఎమ్మెల్యే ప్రారంభించి, గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూ స్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ప్రయోజన కరంగా నిలుస్తోందని యాదయ్య అన్నారు. సొంత ఇల్లు ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన కల అని, ఆ కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు క ల్పించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధి కారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల అవసరా లను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా మని తెలిపారు. నూతన ఇళ్ల ప్రారంభోత్సవాలతో ఆయా కుటుంబాల్లో ఆనందం నెలకొంది. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యు లు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ గరుగు రాజు, మున్సిపల్ కమిషనర్‌తోపాటు స్థానిక కౌన్సిలర్లు పవని జగన్మోహన్ రెడ్డి, అరుణ రామకృష్ణ గౌడ్, మమత మోహన్ రెడ్డి, గీతావనజాక్షి సంజీవరావు, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు బద్రప్ప, పల్లగోల్ల అశోక్ యాదవ్, రాఘవరెడ్డి, మల్లేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

దాదాపూర్ రేషన్ షాపులో నాసిరకం బియ్యం

నాణ్యమైన బియ్యం వచ్చాకే పంపిణీ చేయాలని షాపు మూసివేత



మన తెలంగాణ/దోమ : దాదాపూర్ రేషన్ షాపు లో లబ్ధిదారులకు పంపిణీ కోసం తీసుకువచ్చిన బియ్యం నాసిరకంగా ఉందని వారు ఆగ్రహం వ్య క్తం చేశారు. షాపులో వేసిన బియ్యంలో పురుగు లు, ఉల్లెడ, ఉండలు కట్టిన బియ్యం ఉన్నాయని తె లిపారు. ఇలాంటి బియ్యం తింటే అనారోగ్యానికి గురవుతామని, ఇవి తినడానికి పనికిరావని లబ్ధి దారులు వాపోయారు. రేషన్ బియ్యం ఇలా ఉంటే పేద కుటుంబాలు ఏం చేయాలని ప్రశ్నించారు. ఈ విషయంపై డీలర్‌ను నిలదీస్తే.. 'వచ్చిన బి య్యం వేస్తా, నా ఇష్టం, మీకు దిక్కున్న చోట చెప్పు కోండి' అంటూ పరుషంగా మాట్లాడాడని లబ్ధిదా రులు ఆరోపించారు. బాధ్యతగా సమాధానం చె ప్పాల్సిన డీలర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తమ ఆగ్రహం మరింత పెరిగిందన్నారు. ఈ విష యం తెలుసుకున్న దాదాపూర్ బీఆర్ఎస్ నాయకులు రేషన్ షాపు వద్దకు వెళ్లి బియ్యాన్ని పరిశీ లించారు. బియ్యం నాసిరకంగా ఉన్నాయని వారు గుర్తించారు. ఈ బియ్యం బాగాలేవని, నాణ్య మైన బియ్యం తీసుకువచ్చాకే పంపిణీ చేయాలని డీలర్‌కు స్పష్టం చేశారు. అప్పటి వరకు పంపిణీ నిలిపివేసి రేషన్ షాపును మూసివేయించారు. నాసిరకం బియ్యం సరఫరా వెనుక ఉన్న కారణా లపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇక నుంచి నాణ్యమైన బియ్యమే లబ్ధి దారులకు అందేలా చూడాలని లబ్ధిదారులు, నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, గురుచరణ్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షురాలిని కలిసిన చందోజీ

పూలమొక్క అందించి సత్కారం

మన తెలంగాణ/కడ్తాల్ : డీసీసీ అ ధ్యక్షురాలు చిగురింత పారిజాత నర సింహారెడ్డిని శుక్రవారం ఉదయం నగరంలోని ఆమె నివాస గృహంలో తెలంగాణ ఉద్యమకారులు, రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షు లు, సీనియర్ నాయకులు కే చందో జీ, హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్ తదితరులు కలిశారు. నూతన అధ్యక్షురాలికి పూ లమొక్క అందించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



లారీ ఢీకొని యువకుడి మృతి

తల్లికి తీవ్ర గాయాలు



మన తెలంగాణ/మేడ్చల్ ప్రతినిధి : ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, అతని తల్లి తీవ్రంగా గాయపడింది. కీస ర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రాకు చెం దిన ధీరావత్ సూర్య ప్రకాష్ (18) ఇంటర్ ద్వితీయ సం వత్సరం చదువుతున్నాడు. శుక్రవారం తల్లి సక్కుబాయి తో కలిసి ద్విచక్ర వాహనంపై ఈసీఐఎల్ నుంచి చీకటి మామిడి గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో కీస ర ఓఆర్ఆర్ టోల్ ప్లాజా సమీపంలో వెనుక నుంచి అతి వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ లారీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ రోడ్డుపై పడిపోగా, సూర్య ప్రకాష్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లి సక్కుబాయికి తీవ్ర గాయాలు కావ డంతో చికిత్స నిమిత్తం ఈసీఐఎల్‌లోని ప్రైవేటు ఆసుప త్రికి తరలించారు. యువకుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం - VI
(ప్రాథమిక నోటిఫికేషన్)
(భూసేకరణ పునరుద్ధరణ, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం - 2013, కేంద్ర చట్టం 30/2013 యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్ (1)ను అనుసరించి)
ఎక్సైజ్ గారి కార్యాలయం ఫైల్ నం. ఆ3/1991/2024 తేదీ: 30.10.2026
రెవెన్యూ డివిజనల్ అధికారి, హాస్పిటల్ ఫైల్ నం. ఏ/ 78/2024 తేదీ: 28.10.2026
గెజిట్ నెంబరు. 92/2026 తేదీ: 30.10.2026
తెలంగాణ ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారు దిగువ నిర్దిష్ట పరిధిని సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండలము కేశవాపూర్, మల్లంపల్లి & అంతక్కపేట గ్రామములలో ఉన్న భూమి సుమారు ఎకరములు 0.21 1/2 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా గౌరవెల్లి రిజర్వాయర్ యొక్క గౌరవెల్లి కుడి వైపు ప్రధాన కాలువ D3 & D4 మైనర్లు & సబ్ మైనర్లు నిర్మాణ నిమిత్తము ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భూసేకరణ పునరుద్ధరణ, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ.ఎం.ఎస్. నెం. 41 (I&CAD LA R&R/A2) DEPARTMENT తేదీ: 22.07.2017 ద్వారా ప్రతిపాదిత మరియు కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖ వారు 10-A అనుసరించి సోషల్ ఇంపాక్ట్ అస్సెస్‌మెంట్ మరియు ఆహార భద్రతను మినహాయించి ఇవ్వనైనది.
కలెక్టర్ సిద్దిపేట గారు RFCTLARR చట్టం, 2013 లోని 43(1) & 3(D) నిబంధనల ప్రకారం పునరావాస మరియు పునఃస్థాపన విధులను నిర్వహించడానికి సిద్దిపేట జిల్లాలోని వివిధ ప్రాజెక్టులలో భూములను సేకరించడానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిద్దిపేట గారిని ప్రాజెక్టు పాలనాధికారిగా నియమించారు.
పై ప్రాజెక్టే కు సంబంధించిన భూ సేకరణ పనులను చేపట్టులకు చట్టంలోని నిబంధనలనుసరించి జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారు, రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ గారిని భూసేకరణ అధికారిగా నియమించనైనది.
కావున సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండలము కేశవాపూర్, మల్లంపల్లి & అంతక్కపేట గ్రామాల పరిధిలో ఉన్న భూమి మీర్దర్మము ఎకరములు 0.21 1/2 గుంటలు గల భూమి యొక్క వివరములు ఈ క్రింది చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.
షెడ్యూల్

క్ర. సం.	సర్వే నెం.	భూమి రకం మెట్ట/ తరి మొ	భూ సేకరణ చట్టం ప్రకారం	పట్టాదారు / అనుభవదారుల పేరు తండ్రి / భర్త పేరుతో	నిర్మాణాల వెల్ల మెరక్కైన వాటి వివరాలు
1	2	3	4	5	6
గ్రామము: కేశవాపూర్ మండలం: అక్కన్నపేట్ జిల్లా: సిద్దిపేట					
ప్రధాన కాలువకు ఇరువైపున D4 పై 3L					
1	73	మెట్ట/ పల్లి	0.06	మల్లికేను మాధవ రావు (0.06)	10 టెక్
2	84	మెట్ట/ పల్లి